Telugu Bhakti Pages
www.telugubhakti.com
Printer friendly version
Join Telugu Bhakti Pages group to get updates/ to participate in Dharmic discussions and to share thrilling religious views and divine experiences.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

# హనుమత్పంచ రత్నములు

వీతాఖిల విషయేచ్ఛం జాతానందా శ్రుపులకమత్యచ్ఛం ।
సీతాపతిదూత్యాద్యం వాతాత్మజ మద్యభావయేహృద్యం ॥

అన్ని ఇంద్రియ విషయవాంఛలను త్యజించినవాడు, ఆనందాతి శయముచే ఉత్పన్నమైన ఆనంద భాష్పములునూ నిక్కబొడుచుకున్న రోమములునూ కలవాడు, అతినిర్మలమైనవాడు, సీతాపతి దూతలలో ప్రధముడు,సుందరుడు అయిన వాయుపుత్రుని మనస్సున స్మరించె దను.

తరుణారుణ ముఖకమలం కరుణారస పూరపూరితాపాంగం ।
సంజీవన మాశాసే మంజుల మహిమాన మంజనాసూనుం ॥

*కొత్తగా వికసించిన ఎఱ్ఱని ముఖకమలము గలవాడు, కరుణారస స్రవంతితో నిండిన కటాక్షము గలవాడు, మంజులమైన మహిమాన్వి తుడు అయిన అంజనాపుత్రుని నాకెప్పడూ చక్కని జీవితము ప్రసా దించు వానిగా భావిస్తున్నాను.*

శంబరవైరి శరాతిగ మంబుజదళవిపుల లోచనోదారం ।
కంబుగళ మనిలదిష్టం బింబజ్వలితోష్ఠ మేక మవలంబే ॥

*మన్మథబాణముల నతిక్రమించినవాడు, విశాలమైన పద్మలోచనములతో ఉదారముగా కనబడువాడు, శంఖమువంటి కంఠము కలవాడు, దొండ పండు వంటి మెరిసే అధరోష్ఠము కలవాడు, వాయుదేవుని పూర్వ పుణ్యఫలముగా కలిగినవాడును అగు ఆంజనేయుని శరణుజొచ్చియున్నాను.*

దూరీకృత సీతార్తిః ప్రకటీకృత రామవైభవ స్ఫూర్తి ః ।
దారిత దశముఖకీర్తిః పురతో మనుభాతు హనుమతో మూర్తిః ॥

*సీతాదేవి దుఃఖమును తొలగించి శ్రీరాముని వైభవమును అన్నిటా చాటి రావణునికీర్తిని నశింపజేసిన ఆ హనుమంతుని దివ్యరూపము నా ముందు ప్రత్యక్షమగుగాక.*

వానర నికరాధ్యక్షం దానవకుల నికర కుముద రవి కర సదృక్షం ।
దీనజనావన దీక్షం పవనతపః పాకపుంజమద్రాక్షం ॥

*వానరసేనకు ప్రభువు, రాక్షసులనెడి కలువలకు సూర్యుని వంటివాడు, దీనులను రక్షించుదీక్ష కలవాడు, వాయుదేవుని తపఃఫలము అయిన ఆంజనేయుని జూడగల్గితిని.*

ఏతత్పవనసుతస్య స్తోత్రం యః పఠతి పంచరత్నాఖ్యం ।
చిరమిహ నిఖిలాన్ భోగాన్ భుక్త్వా శ్రీరామభక్తిమాన్ భవతిః ॥

*ఈ హనుమత్పంచ రత్నమును ఎవరు పఠించునో వారు చిరకాలము ఈ లోకములో భోగభాగ్యములను అనుభవించి తుదకు ఆంజనేయుని వలే శ్రీరామభక్తులు కాగలరు.*

ఇది శ్రీ శంకరాచార్యవిరచిత హనుమత్ పంచరత్నస్తవము.